క్లుప్తంగా

నేడు నూకతోటి రాజేష్ ప్రచారం

నాగలాపురం: మండలంలో వైఎస్సార్ సీపీ సత్యవేడు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్ ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు మండల అధ్యక్షుడు టి.అపరంజిరాజు తెలిపారు. శనివారం ఉదయం 8 నుంచి సాయంత్రం 7 గంటల వరకు నాగలాపురం టౌన్, ఇందిరానగర్, వినోభానగర్ తదితర గ్రామాల్లో గడపగడపకు వెళ్లి ఎన్నికల ప్రచారం చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని మండలంలోని ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు కలిసి జయప్రదం చేయాలని కోరారు.

మేమంతా సిద్ధం



స్కూటర్ ర్యాలీ చేస్తున్న నాయకులు

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని కొత్త పాళెంలో శుక్రవారం సర్పంచ్ సుబ్బరత్నమ్మ, హరిప్రసాద్ ఆధ్వర్యంలో జగనన్న కోసం మేము సిద్ధం, మా గ్రామం సిద్ధం, మాబూత్ సిద్ధం కార్యక్రమం చేపట్టారు. భారీ సంఖ్యలో నాయకులు, యూత్ నాయకులు స్కూటర్ ర్యాలీ చేసి, గ్రామంలో కరపత్రాలను ఇంటింటా పంపిణీ చేసి, ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగాలంటే వైఎస్సార్‌సీపీని మరోసారి ఆదరించి, భారీ మెజారిటీతో ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్, తిరుపతి ఎంపీ అభ్యర్థి మద్దిల గురుమూర్తిని గెలిపించాలని కోరారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో అవినీతి రాజ్యమేలిందని ఆరోపించారు.

వృద్ధురాలు మృతి

శ్రీకాళహస్తి: గుర్తుతెలియని వృద్ధురాలు(70) మృతిచెందిన ఘటన శుక్రవారం స్థానికంగా లీసుల కథనం మేరకు పట్టణంలోని ధర్మరాజుల ఆలయం సమీపంలో ఓ గుర్తు తెలియని వృద్ధురాలు మృతిచెందినట్లు స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు అక్కడికి చేరుకుని మృతురాలి వివరాలు కోసం ఆరా తీశారు. లభ్యం కాకపోవడంతో శ్రీకాళహస్తి ఏరియా ఆస్పత్రికి తరలించారు. మృతురాలి వివరాలు తెలిసిన వారు రెండవ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో మృతదేహం లభ్యం

ఏర్పేడు: మండలంలోని పోతుమానిగుంట ఎస్టీ కాలనీ సమీపంలోని అటవీప్రాంతంలో మర్రికోన వద్ద శుక్రవారం అనుమానాస్పద స్థితిలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. ఏర్పేడు సీఐ శ్రీరామశ్రీనివాసులు అందించిన వివరాలు..మండలంలోని పోతుమానిగుంట సమీప అటవీ ప్రాంతంలో మర్రికోన వద్ద శుక్రవారం గొర్రెలకాపరులు గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని గుర్తించారు. సమాచారాన్ని పోలీసులకు అందించడంతో అటవీ ప్రాంతానికి వెళ్లి మృతదేహానికి పంచనామా చేయించారు. మృతదేహం గుర్తుపట్టని విధంగా కుళ్లిపోయింది. మృతుడు టీషర్ట్, నల్ల ప్యాంట్ ధరించి ఉన్నాడు. గుర్తు తెలియని వ్యక్తికి 21 సంవత్సరాల వయస్సు ఉంటుందని, వారం రోజుల క్రితం మృతిచెంది ఉంటాడని పోలీసులు చెప్పారు. మృతదేహానికి సంఘటన స్థలంలో పంచనామా చేశారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటేయండి



శ్రీకాళహస్తిలో అంజూరు ప్రచారం

శ్రీకాళహస్తి: పట్టణంలో వైఎస్సార్‌సీపీ నేతలు ముమ్మర ప్రచారం చేశారు. శుక్రవారం శ్రీకాళహస్తీశ్వరాలయ పాలక మండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు 14వ వార్డులో పర్యటించారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. గుమ్మడి బాలకృష్ణయ్య, పగడాల రాజు, స్వర్ణమూర్తి, కృష్ణమూర్తి, ప్రభాకర్, కంఠా ఉదయ్, సెన్నీరుకుప్పం శేఖర్, గణేష్, నరసింహులు, అంజూరు లక్ష్మణ గిరిబాబు, శరవణ, కార్తికేయన్, రవి పాల్గొన్నారు. అదే విధంగా 28వ వార్డులో జయదేవన్‌గిరి, మధురెడ్డి, రెడ్డిపల్లి మురళి, శంకరయ్య, ఆంటోని, మునిబత్తెయ్య, తలపా దామోదర్ రెడ్డి, సాయిరెడ్డి, సతీష్, గోపి ప్రచారం చేశారు.

జగనన్నతోనే సంక్షేమం సాధ్యం

నాగలాపురం: కొట్టకాడు, వేంబాక్కం గ్రామాల్లో సర్పంచ్ చిన్నదొరై సుధ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు అపరంజిరాజు, ఉప సర్పంచ్ సునీత, నాయకులు మహేష్ రెడ్డి, శ్యామ్, ఉదయ్ కుమార్‌రెడ్డి, ఆనందయ్య రాజ, ఏలుమలై, వడివేలు పాల్గొన్నారు.



కరపత్రం అందజేస్తున్న అపరంజిరాజు

బుచ్చినాయుడుకండ్రిగలో బ్యాంకు వద్ద, వెంగళత్తూరులో సప్తగిరి గ్రామీణ బ్యాంకు వద్ద పింఛన్ డబ్బుల కోసం పడిగాపులు కాస్తున్న పండుటాకులు





మాపై కక్ష ఎందుకు బాబూ?

బ్యాంకుల్లో పింఛన్ల సొమ్ము కోసం సామాజిక పింఛనుదారులు కష్టాలు కొనసాగుతూనే ఉన్నాయి. శుక్రవారం కూడా బ్యాంకులకు పింఛనుదారులు పెద్ద సంఖ్యలో చేరుకోవడం, క్యూలలో గంటల తరబడీ నిలబడటం ఒక కష్టమైతే, సర్వర్లు మొరాయించడంతో మరింత ఇక్కట్ల పాలయ్యారు. వ్యయప్రయాలకోర్చి దూరప్రాంతాల నుంచి బ్యాంకులకు వచ్చిన పింఛనుదారుల్లో మధుమేహం, బీపీ, ఇతర రుగ్మతలతో బాధపడుతున్న వారు పడిన అవస్థలు వర్ణనాతీతం. ప్రతినెలా ఒకటో తేదీ వేకువజామునే వలంటీర్లు తలుపు తట్టి పింఛన్ చేతికి ఇచ్చేవారు. చంద్రబాబు వలంటీర్ల వ్యవస్థపై తన అనుకూల వ్యక్తులతో ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసి వారి సేవలను ప్రజలకు దూరం చేయడంతో తమకీ కష్టాలు, బాధలు అంటూ చంద్రబాబుకు మా ఉసురు తగులుతుందంటూ శాపనార్థాలు పెట్టారు.

ఎండలో ఎట్టాగబ్బా..



ఈ నెల పింఛన్ డబ్బులు బ్యాంకులో పడిందంట. ఎండలో 5 మైళ్ల దూరంలోని వెంగళత్తూరులో ఉండే బ్యాంకు ఎలా వెళ్లేది. మేము ప్రశాంతంగా ఇళ్లలో ఉంటే ఉదయాన్నే పింఛన్ డబ్బులు తెచ్చి ఇచ్చేవారు. ఎవరో కంప్లైంట్ ఇచ్చి మాకు డబ్బు లిచ్చే వలంటీర్లను ఆపేశారంట. నా పింఛన్ డబ్బు ఎలా తీసుకోవాలో తెలియకుండా రోడ్డుపై ఎండలో నిలబడి ఉన్నా. ఇంకొంత సేపు ఈ ఎండలో ఇలాగే ఉంటే ప్రాణం పోయేటట్టుంది. మాకు ఇట్లా చేసిన వాడు నాశనమైపోతాడు.

–కామాక్షమ్మ, వృద్ధురాలు, సిద్ధిరాజు కండ్రిగ దళితవాడ, పిచ్చాటూరు మండలం

ముసలోళ్లపై ఎందుకు పగ?



గతంలో వలంటీర్లు ఉదయం 6 గంటలకు ఇంటికే వచ్చి పింఛన్ ఇచ్చేవారు. పోయిన నెల సచివాలయానికి వెళ్లి పింఛన్ తీసుకున్నాం. ఇప్పుడు ఏమో బ్యాంకుకు వెళ్లాలంటున్నారు. అక్కడికి వెళితే ఆధార్ కార్డు లింకు లేదు లింకు చేసుకొని రా అని తిప్పిస్తున్నారు. నేను మా ఊరు నుంచి బ్యాంకు దగ్గరకు ఆటోలో వెళ్లి రావడానికి రూ.150 అవుతుంది. ఇప్పటికే నేను రెండు రోజులుగా బ్యాంకు చుట్టు తిరుగుతున్నాను. దీనికే రూ.300 ఖర్చయితే ఇల్లు గడిచేది ఎలా... మేము సుఖంగా ఉండడం బాబుకు నచ్చలేదు.

– రవణమ్మ, నాగలాపురం మండలం

మా గోడు తగలక తప్పదు



మాలాంటి ఆవిటోళ్ల పింఛన్‌పై చంద్రబాబు రాజకీయం చేయటం ఏమిటి. వేకువ జామున తలుపు తట్టి వలంటీర్లు ఇది వరకు పింఛన్ అందజేసేవారు. అయితే ఎన్నికల సాకుతో వలంటీరు వ్యవస్థను నిలుపుదల చేయించిన చంద్రబాబు మేము ఓట్ల రూపంలో బుద్ధి చెప్పుతాం. బ్యాంకుకు నా నివాసానికి 5 కిలో మీటర్లు దూరం ఉంది. మండుటెండల్లో నాలాంటి ఆవిటోళ్లు బ్యాంకులో క్యూలైన్‌లో నిలబడి తీసుకోవటం ఎంత కష్టం. ఇంతగా కష్టపడుతున్న మా ఆవిటోళ్ల గోడు చంద్రబాబును వెంటాడక తప్పదు. –రమణయ్య, పెద్దపాలేడు, బుచ్చినాయుడుకండ్రిగ మండలం

దుర్మార్గులు బాగుపడరు



మా గ్రామానికి బ్యాంకు సుమారు 4 కిలోమీటర్లు ఉంది. నా వయస్సు 75 ఏళ్లు. పింఛన్ కోసం ఎండన బడి రాలేక రూ.200 ఇచ్చి ఆటో బాడుగకు తెచ్చుకోవాల్సి వచ్చింది. వలంటీర్ ఉన్నప్పుడు ఉదయాన్నే నేరుగా మాఇంటి వద్దకే వచ్చి తలుపు తట్టి పింఛన్ ఇచ్చారు. వలంటీర్లను పనిచేయకుండా టీడీపీ వాళ్లు కుట్రలు చేసి అడ్డుకోవడం చాలా దుర్మార్గం. ముసలోళ్ల, అవిటోళ్లను ఇబ్బంది పెట్టిన చంద్రబాబు బాగుపడడు. – రాణెమ్మ, కాంపాళెం, బుచ్చినాయుడుకండ్రిగ మండలం

మా లాంటి వాళ్లపైనా మీ ప్రతాపం



కాటికి కాళ్లు చాపుకున్న మాలాంటి పైనా ప్రతిపక్ష పార్టీల ప్రతాపం చూపేది. ప్రశాంతంగా ఇంటి వద్ద పింఛన్ తీసుకుంటున్న మమ్మల్ని మండుటెండలో రోడ్డుకు ఈడ్చారు. ఇది చంద్రబాబుకు తగునా.. పేదలు ప్రశాంతంగా ఉంటే వాళ్లకు నచ్చదు. ఇలా మా కడుపులు కొట్టి రాజకీయాలు చేయడం తగునా.. ఎన్నికల్లో మా కడుపు మంటను పోసుకున్న వారికి బుద్ధి చెబుతాం. దానికోసమే ఎదురు చూస్తున్నా.. చంద్రబాబు వస్తే మళ్లీ మాలాంటి వాళ్లు ఎండలో తిరిగి చావాల్సిందే.

–మల్లిక, పులికుండ్రం హరిజనవాడ, పిచ్చాటూరు మండలం

మాపై ఎందుకంత కక్ష ?



ప్రతి నెలా వలంటీర్ ఇంటికి వచ్చి తాతా పింఛన్ తీసుకో అంటూ ఆప్యాయంగా పలకరించి ఇచ్చి పోయేవాడు. అలాంటి వలంటీర్ వ్యవస్థను కక్ష సాధింపులతో దూరం చేయడం సరికాదు. మాకు పింఛన్ ఇవ్వకుండా చేయడంతో చంద్రబాబుకు ఏమి వస్తుందో అర్థం కావడంలేదు. బాబు నిర్వాహకంతో పాత రోజుల్లో మాదిరి ఆఫీసులు, బ్యాంకుల వద్ద పింఛన్ కోసం పడికాపులు కాస్తున్నాం. నాకు మొదటి రోజు నాకు పింఛన్ అందలేదు. మళ్లీ రెండో రోజు పింఛన్ కోసం పడికాపులు కాస్తున్నాను. ఈ రోజైనా పింఛను అందుతుందో లేదో తెలియని పరిస్థితి. బాబుకు మాపై ఎందుకంత కక్ష. –వీరాస్వామి, వెంగారెడ్డి కండ్రిగ, వరదయ్యపాళెం మండలం

సంక్షేమ పాలనకు పట్టం కట్టండి



తిరువట్యంలో మాట్లాడుతున్న నూకతోటి రాజేష్

- ప్రచారంలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాజేష్

నారాయణవనం: సంక్షేమ పాలన అందిస్తున్న జగనన్నకు మరోసారి పట్టం కడదామని సత్యవేడు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్ అన్నారు. శుక్రవారం మండలంలోని తిరువట్యం, ఎరికంబట్టు, కల్యాణపురం, సముదాయం, కసిమ్మిట్ట, డీకే పాళెం పంచాయతీల్లో ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్ పార్టీ శ్రేణులతో కలిసి ప్రచారాన్ని నిర్వహించారు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా గురుమూర్తిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఒకటో తేదీ వస్తే ఉదయానే ఇంటికి వచ్చి పింఛన్ అందించే వలంటీర్లపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసిన చంద్రబాబుకు అవ్వతాతల ఉసురు ఊరికేపోదన్నారు. జగనన్న పాలనలో రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధితో పరుగులు తీస్తోందన్నారు. అయ్యా.. 40 ఏళ్ల ఇండస్ట్రీ, 14 ఏళ్ల సీఎం అంటూ చెప్పుకొచ్చే నీ పేరును చెబితే ఏ ఒక్క పథకమైనా గుర్తుకొస్తుందా చంద్రబాబూ అని రాజేష్ ప్రశ్నించారు. సీఎం జగనన్న, మాజీ సీఎం రాజన్న పేర్లు చెబితే తెలుగువారికి 108 సర్వీసు, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ ప్రజాహిత పథకాలు గుర్తుకొస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కనీ్వనర్ సొరకాయలు, ఎంపీపీ దివాకర్‌రెడ్డి, వైస్ ఎంపీపీలు హేమమ్మ, శివశంకర్, సర్పంచ్‌లు నాగూరు, సుబ్బలక్ష్మి, మునెమ్మ, సుబ్రమణ్యంరెడ్డి, శశికళ, స్వర్ణ, నాయకులు అన్నాదొరై, వెంకటరమణ, సాయిరవి, రవి, కిరణ్, తిరువేంగడం, చీరాలయ్య, ఏలుమలై, అశోక్, హేమచంద్రారెడ్డి, ఆరుముగం, అయ్యప్ప, మూర్తి, మనోహర్, సొరకాయలు, మోహన్, మణి రెడ్డి, దొరైరాజ్ పాల్గొన్నారు.



రాజేష్‌కు గజమాలతో స్వాగతం పలుకుతున్న తిరువట్యం గ్రామస్తులు

వలంటీర్ల మూకుమ్మడి రాజీనామా



పిచ్చాటూరులో రాజీనామా పత్రాలను అందజేస్తున్న వలంటీర్లు



నారాయణవనం: ఎంపీడీఓకు రాజీనామా అందజేస్తున్న కొండలచెరువు వలంటీర్లు

పిచ్చాటూరు: స్థానిక సచివాలయ పరిధిలో 16 మంది వలంటీర్లు శుక్రవారం మూకుమ్మడి రాజీనామా చేశారు. వారు స్థానిక ఎంపీడీఓ కార్యాలయానికి చేరుకొని తమ రాజీనామా పత్రాలను కార్యాలయ ఏఓ రాధారాణికి సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ నెల 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేయడానికే తాము రాజీనామా నిర్ణయం తీసుకున్నట్లు వారు ప్రకటించారు.

నారాయణవనంలో..

నారాయణవనం: మండలంలోని సముదాయం, కొండలచెరువు పంచాయతీల్లో పనిచేస్తున్న వలంటీర్లు శుక్రవారం తమ పదవికి రాజీనామా చేశారు. ఫార్మెట్‌లో రాసిన రాజీనామా పత్రాలను ఎంపీడీఓ కృష్ణమూర్తికి అందజేశారు. కొండలచెరువు పంచాయతీలో పనిచేస్తున్న గజేంద్రన్, దొరస్వామి, అరుణాచలం, సౌందర్య, ఇంద్ర, భారతి, నాగభూషణం, మణి, జయంతి, రూప, సముదాయం పంచాయతీలో పనిచేస్తున్న వలంటీర్లు మధు, జ్యోతి, రమ్యకృష్ణ, పవిత్ర, పూర్ణిమలు మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా నిస్వార్థంగా ప్రభుత్వ సేవలతో పాటు అన్ని సంక్షేమ పథకాలను అందించామన్నారు. తమ సేవలను కించపరిచేలా చంద్రబాబు, పవన్‌కల్యాణ్‌లు మాట్లాడడంతో తీవ్ర మనోవ్యథకు గురయ్యామన్నారు.

ఏర్పేడులో..

ఏర్పేడు: టీడీపీ, జనసేన నేతలు చేస్తున్న అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ ఏర్పేడు సచివాలయ పరిధిలోని ఆరుగురు వలంటీర్లు రాజీనామా చేశారు. శుక్రవారం ఏర్పేడు సచివాలయ పరిధిలోని కర్ణ, కల్యాణ్, తేజ, స్వాతి, కుసుమకుమారి, అనిత స్వచ్ఛందంగా తమ రాజీనామా పత్రాలను ఎంపీడీఓ గిడ్డయ్యకు అందజేశారు. వలంటీర్ల సేవలపై అనుచిత వ్యాఖ్యలకు మనస్తాపం చెంది రాజీనామా చేస్తున్నట్లు వారు తెలిపారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో సీఎం జగనన్న విజయం కోసం శక్తివంచనలేకుండా పనిచేస్తామన్నారు.

జగనన్న పాలనలోనే సంక్షేమం



రేణిగుంటలో బియ్యపు శ్రీవాణిరెడ్డి ప్రచారం

రేణిగుంట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలోనే పేదల సంక్షేమం అని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి సతీమణి శ్రీవాణి రెడ్డి అన్నారు. పట్టణంలో శుక్రవారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని పాంచాలి నగర్, గౌరీనగర్‌లో ఆమె ఇంటింటికీ వెళ్లి నాలుగన్నరేళ్లలో నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో కూడిన బుక్‌లెట్లను పంచుతూ ఓటర్లకు వివరించారు. జగనన్న పాలనలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం దేశంలో మరే రాష్ట్రంలోనూ అమలు కాలేదని, పేదరిక నిర్మూలనే ధ్యేయంగా రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ పారదర్శకంగా పథకాలు అందాయని గుర్తు చేశారు. శ్రీకాళహస్తిని అభివృద్ధి పథంలో నడి పిస్తున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డిని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి మరోసారి గెలిపించుకుంటే మరింత అభివృద్ధి చేస్తారని తెలిపారు. ఎంపీపీ కలపాటి హరిప్రసాద్ రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు సంధ్యారాణి, పార్టీ మండల అధ్యక్షుడు గంగారి రమేష్, పార్టీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి జువ్వల దయాకర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ సుజాత, పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్, సర్పంచ్ నగేషం, ఉప సర్పంచ్ ఇర్ఫాన్, రసూల్, యోగేశ్వర రెడ్డి, బాల, జాన్‌బాబు, ఆనందరావు, ఇరానీ ఖాదర్, షబ్బీర్ పాల్గొన్నారు.

దళితుల్ని అవహేళన చేసే నైజం బాబుది

నాగలాపురం: చంద్రబాబునాయుడిది దళితులను అవహేళన చేసే నైజమని, ఆయన స్వార్థ రాజకీయల కోసం దళితులపై వివక్ష చూపారని ఐక్య దళిత మహానాడు జాతీయ అధ్యక్షుడు కల్లూరి చెంగయ్య ఆరోపించారు. శుక్రవారం నాగలాపురంలో నిర్వహించినవైఎస్సార్ సీపీ దళిత ప్రజాప్రతినిధులు, ముఖ్య నేతల ఆత్మీయ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ దళితులు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా పురోభివృద్ధి చెందడానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేశారన్నారు. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు దళితులను పలుసార్లు కించపరిచేలా మాట్లాడి నేడు మాల, మాదిగలను వేరు చేసేందుకు కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. జెడ్పీటీసీ మాజీ సభ్యుడుగా ఉన్న ఆదిమూలంను ఎమ్మెల్యే స్థాయికి చేర్చిన పెద్దిరెడ్డిపై విమర్శలు చేయడం ఆయన స్థాయికి తగదన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు అపరంజిరాజు, సర్పంచ్ చిన్నదొరై సుధ, జేసీఎస్ మండల కన్వీనర్ మోహన్ మొదలియార్, నాయకులు శ్యామ్, ఉదయ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.



నాయకులతో మాట్లాడుతున్న కల్లూరి చెంగయ్య

నియోజకవర్గ ప్రజలకు అండగా ఉంటా!



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి

- ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి

శ్రీకాళహస్తి (తొట్టంబేడు): ఈనెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో తనను మరోసారి ఆశీర్వదించి ఓటేస్తే ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ కష్టసుఖాల్లో తోడుగా ఉంటానని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి అన్నారు. ప్రజా ఆశీర్వాద పాదయాత్రలో భాగంగా శుక్రవారం ఆయన మండలంలోని శనగలమిట్ట, పెనుబాక, కమ్మకొత్తూరు, అక్కుర్తి, ఉడమలపాడు, ముద్దమూడి, ముచ్చివోలు, వేలవేడు, ఈంద్రపల్లి, ఎంపేడు, పోలి, వాంపల్లి, మాదిరిపల్లి, అంజనేయపురం, జగ్గరాజుపల్లి, గోవిందరావుపల్లి, వెలంపాడు, మన్నవరం, కోట, గుండ్లపల్లి, కాలంపల్లి, మేలచ్చూరు, బీవీపురం, కుంటిపూడి, రామానుజపల్లి గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 2024 సార్వత్రిక ఎన్నికల యుద్ధానికి సిద్ధమంటూ గ్రామాల్లో పర్యటించిన ఎమ్మెల్యేకి ఆయా గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ శ్రేణులు, గ్రామస్తులు భారీ గజమాలలతో, కర్పూర హారతులతో ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తాను 2019 ఎన్నికల్లో ప్రజల ఆశీర్వాదంతో గెలిచానన్నారు. కరోనా వంటి కష్టకాలంలో ప్రజలకు అండగా ఉండి సేవచేశానని చెప్పారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో తన సొంత నిధులతో ప్రజలకు సేవా కార్యక్రమాలు చేపట్టానని గుర్తుచేశారు. పేదల సంక్షేమం కోసం పనిచేసే జగన్‌మోహన్‌రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రి చేసుకోవాలంటే రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపైనే ఓటేయాలని అభ్యర్థించారు. వైఎస్సార్‌సీపీ మండల నాయకులు బర్రె హేమభూషన్‌రెడ్డి, వయ్యాల కృష్ణారెడ్డి, నాగోలు శ్రీనివాసులు రెడ్డి, మునినరసింహారెడ్డి, రవి, శంకర్‌రెడ్డి, మనోహర్, క్రిష్ణయ్య, శ్రీనివాసులురెడ్డి, వెంకటరెడ్డి, నారాయణ, రేపల్లి మల్లి, సురేంద్రయాదవ్, చిట్టి, భూషన్‌యాదవ్, హరిబాబురాయల్, అశోక్‌రెడ్డి, చంద్రశేఖర్‌నాయుడు, రఘునాయుడు, రంగినేని చెంచమ్మనాయుడు, పోలిరెడ్డి, గుణశేఖర్‌రెడ్డి, మునిశేఖర్‌గౌడ్, వెంకటరత్నంయాదవ్, మనోహర్, వెంకటేష్ యాదవ్, సుబ్బరాయులు, చంద్ర, నాగరాజరెడ్డి, మునిరాజరాయల్, రమేష్‌యాదవ్, పెంచలయ్య, వాసుదేవరెడ్డి పాల్గొన్నారు.



కర్పూర హారతులతో మహిళల స్వాగతం

చంద్రబాబు చెప్పేవన్నీ అబద్ధాలే!



పాపానాయుడుపేటలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం

- అభివృద్ధికి పట్టం కట్టండి
- ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం

ఏర్పేడు: టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు చెప్పేవన్నీ అబద్ధాలేనని ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం అన్నారు. శుక్రవారం పాపానాయుడుపేట, వికృతమాల ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో సిద్ధం ఎన్నికల ప్రచార కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఎన్నికలు వచ్చాయంటే ప్రజలను మోసం చేసేందుకు చంద్రబాబు ఎన్ని అబద్ధాలైనా వల్లిస్తారన్నారు. ఓటర్లను ప్రలోబాలకు గురిచేసేందుకు హామీలివ్వడం, అధికారంలోకి వచ్చాక వాటిని విస్మరించడం ఆయనకు వెన్నతో పెట్టిన విద్య అని విమర్శించారు. ప్రస్తుతం టీడీపీ మేనిఫెస్టో పరిస్థితి ఇదేనన్నారు. సీఎం జగనన్న ఐదేళ్ల పాలనలో సంక్షేమం, అభివృద్ధిని చూసి మళ్లీ వైఎస్సార్‌సీపీకి పట్టం కట్టాలని చెప్పారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై ఓట్లేసి వైఎస్సార్‌సీపీని భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జ్ గున్నేరి కిషోర్ రెడ్డి, సర్పంచ్ లలిత, ఎంపీటీసీలు మునిరాజా, నాగరాజురెడ్డి, వైస్‌ఎంపీపీలు తిరుపతి జనార్దన్ రెడ్డి, శ్రీనివాసులు, కో–ఆప్షన్ సభ్యుడు బత్తిశెట్టి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రమణయ్య యాదవ్, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు శివయ్య, సింగిల్‌విండో అధ్యక్షుడు జనార్దన్ యాదవ్, నేతలు తంబా సుబ్రమణ్యం, వెంకటరెడ్డి, ఎస్ఎస్ చంద్ర, కరుణాకరన్, గెరటా రెడ్డి, యల్లప్పరెడ్డి, ఢిల్లీబాబు, గురునాథం, కేశవులురెడ్డి, రాంబత్తెయ్య పాల్గొన్నారు.

జగనన్నతోనే నియోజకవర్గ అభివృద్ధి



19వ వార్డులో పవిత్రారెడ్డి ప్రచారం



20వ వార్డులో పవిత్రారెడ్డి ప్రచారం

- మధుసూదన్‌రెడ్డిని మరోసారి ఆదరించండి

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి నియోజకవర్గం అభివృద్ధి చెందిందంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చలువేనని, ఎమ్మెల్యేగా బియ్యపు మధుసూదన్‌రెడ్డిని మరోసారి ఆదరించాలని ఆయన కుమార్తె పవిత్రారెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. శుక్రవారం పట్టణంలోని 19, 20వ వార్డులలో ఆమె పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్ ప్రభుత్వం ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు వివరించారు. ప్రతి ఒక్కరిని పేరుపేరునా పలకరించారు. ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలో గత 30 ఏళ్లల్లో లేని అభివృద్ధి కేవలం ఈ ఐదేళ్లల్లో జరిగిందన్నారు. ఇల్లులేని వారికి ఇంటిస్థలాలు ఇచ్చిన ఘనత వైఎస్సార్‌సీపీదేనన్నారు. గత ప్రభుత్వం జన్మభూమి కమిటీల పేరుతో లబ్ధిదారుల నుంచి పథకాలు అందించేందుకు దోచుకుందన్నారు. సంక్షేమం, అభివృద్ధి జరగాలంటే మళ్లీ జగనన్న ముఖ్యమంత్రిని చేసుకోవాలని, నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బియ్యపు మధుసూదన్‌రెడ్డిని ఫ్యాన్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని కోరారు.

వైఎస్సార్‌సీపీలోకి 40 ముస్లిం కుటుంబాలు

శ్రీకాళహస్తి (తొట్టంబేడు): శ్రీకాళహస్తి మండలం, రామలింగాపురానికి చెందిన 40 ముస్లిం కుటుంబాలు శుక్రవారం వైఎస్సార్‌సీపీలో చేరాయి. షేక్ సాదిక్ బాషా ఆధ్వర్యంలో సుమారు 100 మంది ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి కుమార్తె బియ్యపు పవిత్రారెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. వారికి పవిత్రారెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానం పలికారు. కార్యక్రమంలో షేక్ అక్బర్‌బాషా, షేక్‌ఇస్మాయిల్, షేక్ వజీర్, షేక్‌న్నాస్నేశ, షేక్‌అమీర్, షేక్‌మూణ్వర్, అబ్దుల్ ఖాదర్, మహ్మద్ రఫీ, కరీముల్లా, మహబూబ్‌బాషా, బాషా, సుబహాన, మీర్జా సాహెబ్, అల్లా బాషా, టైలర్ బాబు, మహ్మద్, ఖాదర్ బాషా, చాన్ బాషా, సలీం, మోహిద్దీన్, కాలేషా, అన్వర్, ముస్తఫా, అజాద్, సల్మాన్, ఫయాజ్, రియాజ్, షేక్ షబ్బీర్ పాల్గొన్నారు.



శ్రీకాళహస్తి: ముస్లింలకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న బియ్యపు పవిత్రారెడ్డి

18 నుంచి చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలు

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఊరందూరులో వెలసిన శ్రీదేవి, భూదేవి సమేత చెన్నకేశవస్వామి ఆలయంలో ఈనెల 18 నుంచి 28వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు ఈఓ ఎస్వీ నాగేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. బ్రహ్మోత్సవాల నేపథ్యంలో ఆలయంలో ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.